

సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

ఆదివారం, 24 ఆగస్టు 2025

8 పేజీలు


## స్వచ్ఛ ఆంధ్రతో

# తగ్గిన సీజనల్ వ్యాధులు

### బొద్దనపల్లిలో వీధులు శుభ్రం చేసి డ్రైన్లలో పూడిక తీసిన మంత్రి పార్థసారధి





**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు తగ్గాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అగిరిపల్లి మండలం శోభనాపురం గ్రామశివారు బొద్దనపల్లి పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో వీధులను శుభ్రం చేసి, డ్రైన్లలో పూడికను తొలగించారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పార్థ సారధి మాట్లాడుతూ వ్యాధులకు మూలం అపరిశుభ్ర వాతావరణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా 25 వేల కోట్ల రూపాయలకు పైగా ప్రజారోగ్య పరిరక్షణకు ఖర్చు చేస్తున్నదని, వ్యాధుల మూలంగా ప్రజలు ఆర్థికంగా నష్టపోవడమే కాక, శారీరకంగా కూడా బలహీనులవుతారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాధులు వచ్చిన తరవాత చికిత్స కన్నా వ్యాధులు రాకుండా నివారణకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి,

తరువాయి 2లో..

# జిల్లా కేంద్రం కోసం మరో ఉద్యమం

### భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బండారు..
### మద్దతు తెలిపిన విప్ నాయకర్





**నరసాపురం,మేజర్‌న్యూస్:** నర్సాపురాన్ని జిల్లా కేంద్రం చేయాలని ఆ దిశగా గతంలో ఉద్యమం నిర్వహించిన రీతిలో మరొకసారి ఉద్యమించేందుకు నరసాపురం పట్టణ ప్రజలు సిద్ధమవుతున్నారు. దీనిలో భాగంగా శనివారం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు నాయకత్వంలో న్యాయవాదులు, డాక్టర్లు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాయపేట లోని బండారు కార్యాలయం నుండి జనసేన కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మాధవ నాయుడు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో అన్నిడివిజన్ కేంద్రాలను జిల్లా కేంద్రాలుగా ప్రకటించిందని, బ్రిటిష్ కాలం నుండి పార్లమెంట్ కేంద్రముగా, డివిజన్ కేంద్రంగా కొనసాగుతున్న నరసాపురంను జిల్లా కేంద్రం చేయాల్సి ఉండగా కుట్రపూరితంగా భీమవరాన్ని ప్రకటించారన్నారు. అప్పటి వైసీపీ ఎమ్మెల్యేముదునూరి ప్రసాద రాజు స్వార్థపూరితంగా క్యాబినెట్ హోదాతీసుకుని జిల్లా కేంద్రాన్ని భీమవరానికి ధారాదత్తం చేశారన్నారు. ఈవిషయాన్ని అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భీమవరంలోబహిరంగంగా ప్రకటించాలని మాధవనాయుడు అన్నారు. జిల్లా కేంద్రం కోసం పెద్ద ఎత్తునఉద్యమం చేసినప్పటికీ అఖిలపక్ష నాయకు లందరిపై కేసులు పెట్టారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ నాయకర్ మాట్లాడుతూ అవకాశం ఉన్నది కాబట్టి నియోజకవర్గ ప్రజలంతా పార్టీలకతీతంగా జిల్లా కేంద్రం సాధించేందుకు కృషి చేయాలని, తాను పూర్తి మద్దతుగా ఉంటానని ప్రకటించారు. నరసాపురం నియోజకవర్గ ఆర్థికంగా వెనుకబడి ఉండటం వల్ల జిల్లా కేంద్రం చేస్తే అభివృద్ధి అవుతుందని అందరూ

తరువాయి 2లో..

## కొల్లేరు గ్రామాలు
## వరద ముంపు బారిన పడకుండా

# ఉప్పుటేరు ప్రక్షాళన పనులు

### నీటి ప్రవాహాన్ని పరిశీలించిన
### జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,ఎమ్మెల్యే డా.కామినేని





**కైకలూరు, మేజర్‌న్యూస్:** ఉప్పుటేరు ప్రక్షాళన పనులు, నీటి ప్రవాహాన్ని శనివారం గురువాయిపాలెం పంచాయితీ మధ్వానిగూడెం, చిన్న తాడినాడ, సోమేశ్వరం, ఉప్పుటేరు గ్రామాలు, ఉప్పుటేరు, తదితర ప్రాంతాల్లో ప్రక్షాళన పనులు, గుర్రపుడెక్క, కిక్కిస తొలగింపు పనులను అధికారులు, ఇంజనీరింగు బృందం, నీటి సంఘాలు చైర్మన్లు, డైరెక్టర్లుతో కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ సంయుక్తంగా పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏఒక్క గ్రామం వరద ముప్పు బారిన పడకుండా ఉప్పుటేరు ప్రక్షాళన పనులు వేగవంతం చేయాలని ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామం ముప్పు బారిన పడటానికి వీల్లేదని, అందుకు అవసరమైన ఏర్పాట్లు జిల్లాయంత్రాంగం ఎప్పటికప్పుడు పరిశీలన

తరువాయి 2లో..

# రంగా విగ్రహానికి పేడ రాసిన
# గుర్తు తెలియని వ్యక్తులు..

### పాలాభిషేకంతో శుద్ధి చేసిన ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్



**కలిదిండి/కైకలూరు,మేజర్‌న్యూస్ :** శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు కలిదిండి ప్రధాన సెంటర్ నందు ఉన్న బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహానికి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ముసుగు ధరించి పేడరాసి అవమాన పరిచారు. ఈ ఘటన ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసుసకాలంలో స్పందించి ఆందోళన జరగకుండా చూశారు. కాగా విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు

తరువాయి 2లో..

## లంకవాసుల కష్టాలు తీర్చేందుకే

# రూ.23 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం..

### వరద నీటిలో నడుచుకుంటూ మంత్రి నిమ్మల పర్యటన





**యలమంచిలి,మేజర్‌న్యూస్:** మండలంలోని లంకవాసుల కష్టాలు తీర్చేందుకే రూ.23కోట్లతో కనకాయలంకలో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని రాష్ట్ర జలవనుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. వశిష్ట గోదావరి నదికి పోటెత్తిన వరదకారణంగా ముంపునకు గురైన కనక్కాయలంక, పెదలంక గ్రామాలను కూటమి నాయకులతో కలిసి శుక్రవారం ఆయన సందర్శించారు. మంత్రి వరద నీటిలో నడుచుకుంటూ వెళ్లి లంకవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా గోదావరి నదికి వస్తున్న వరదలు కారణంగా కనక్కాయలంక పెదలంక ప్రజలు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. వరద సమయంలో అటు బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా చాకలి పాలెం, రాజోలు వైపు వెళ్లేందుకు ప్రజలు అనేకకష్టాలు ఎదుర్కొనవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ లంక వాసుల సమస్యలను

తరువాయి 2లో..

# స్వచ్ఛ ఆంధ్రతో తగ్గిన సీజనల్ వ్యాధులు

**మొదటిపేజి తరువాయి**

మంత్రులు, ఎమ్మెల్యే లు అందరూ స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో పాల్గొని,ప్రజలలో పరిశుభ్రతపై చైతన్యం తీసుకువస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపు మేరకు ప్రతీ నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా గత జనవరి నెల నుండి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ చేపడుతున్నారని,మార్పు ఎప్పుడూ ఒక్క రోజుతో రాదని, ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంతో రాష్ట్రంలో ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు గతంలో తక్కువగా నమోదయ్యాయని, ఇది ఒక మంచి శుభ పరిరణమన్నారు. పరిసరాల అపరిశుభ్రంగా, డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ కారణంగా దోమలు వ్యాప్తిచెంది మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగంగా కావాలని, ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించిన ప్పుడే వ్యాధులు మన దరిచేరవని, అనారోగ్యానికి గురికానివారి జీవిత కాలం పెరుగుతుందన్నారు. వ్యక్తిగత, పరిసర పరిశుభ్రల గురించి కరోనా మనకు ఒక గుణపాఠం నేర్పిందన్నారు .పెన్షన్లకు ఏటా 34 వేల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పెన్షన్ అందించడం ప్రభుత్వ ఉద్దేశ్యమని, అదే సమయం లో దొంగ సర్టిఫికెట్లతో పెన్షన్ లబ్దిని పొందే అనర్హులను తొలగించడం కూడా ఆవశ్యకమన్నారు. రాష్ట్రంలో 65 లక్షల మంది విభిన్న ప్రతిభావంతులకు పెన్షన్లు అందిస్తున్నామని,సంబంధించి కొంతమంది దొంగ సర్టిఫికెట్లతో పొందుతున్నారని, వారిని గుర్తించేందుకు పరిశీలన కార్యక్రమం చేపట్టామన్నారు. రెండవసారి పరిశీలనకు ఇప్పటివరకు 5. 10 లక్షల మందికి నోటీసులు జారీ చేయగా 4. 75 లక్షల మంది పరిశీలనకు హాజారయ్యారని, మిగిలినవారు ఎన్నిసార్లు నోటీసీలు ఇచిన్నప్పటికీ హాజరుకావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తున్నదని, గతంలో ఎన్నడూ లేనివిధంగా, దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమా లను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంతో పోల్చితే తమ ప్రభుత్వం సంక్షేమానికి అధిక మొత్తం ఖర్చు చేస్తున్నదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మీద నమ్మకంతో ఎంతో మంది పెట్టుబడిదారులు రాష్ట్రంలో లక్షల కోట్లతో పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తున్నారన్నారు. వీటి ద్వారా రాష్ట్ర అభివృద్ధి పథంలో నిలవడమేకాక, రాష్ట్రంలోని యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. తమ ప్రభుత్వ 5 ఏళ్ల కాలంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఈ విధమైన అభివృద్ధి జరిగిపోతే సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయవచ్చన్నారు.రాష్ట్రంలో ఏర్పాటుచేయనున్న క్వాంటం వాలీ ద్వారా రాష్ట్రంలో లక్షలాది ఉద్యోగాలు కల్పన జరుగుతున్న దన్నారు.నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతీ నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపడుతున్నా మన్నారు.పాఠశాలల్లోని విద్యార్థులను వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగం కారణంగా కలిగే దుష్పరిణామాలను తెలియజే స్తున్నామన్నారు. అనంతరం బొద్దన్నపల్లి లోని పారిశుధ్య కార్మికులు సీతారాంబాబు, పేరంటమ్మ లను మంత్రి దుశ్శాలువా, పూలమాలతో సన్మానించి, తన స్వంత నగదు 7 వేల రూపాయలను బహుమతిగా?? అందించారు. వాటితో పాటు పండ్లను అందించారు.అనంతరం పాఠశాల విద్యార్థులు చేతుల పరిశుభ్రత విధానంను ప్రదర్శన చేసి చూపిస్తూచారు.ముందుగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబసభ్యు లకు ప్రమాద భీమా సొమ్మును మంత్రి అందించారు. సభికులతో పారిశుద్ధ్య ప్రతిజ్ఞను మంత్రి చేయించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ భార్గవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యామిని కృష్ణప్రియ, మండల టిడిపి అధ్యక్షులు నక్కన బోయిన వేణు, మండల ప్రధాన కార్యదర్శి కొల్లిపర సాంబశివరావు, టిడిపి నాయకులు చిట్నేని శివరామకృష్ణ, ఎస్ ఎస్ బాబు, మడుపల్లి గోపాల్, మాజీ జెడ్పిసి గంప నాగరాజు, నెరసు సతీష్, పలువురు గ్రామ పంచాయతీ సర్పంచులు, టిడిపి నాయకులు కార్యకర్తలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లంకవాసుల కష్టాలు తీర్చేందుకే రూ.23 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం..

**మొదటిపేజి తరువాయి**

దృష్టిలో ఉంచుకునే కనకాలంకలో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేసామన్నారు. త్వరలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు.గత వైసిపి పాలనలో ప్రజా సమస్యలను పక్కనపెట్టి కేవలం పాలకులు వారి స్వలాభాలను చూసుకున్నారన్నారు. కొద్దిపాటి వరద వస్తే చాలు వరద నీరు ప్రజల గడపలకు తాకక ముందే ప్రభుత్వం ప్రత్యేక సహాయ చర్యలు తీసుకోవాలని తమ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులంతా నిరంతరము ప్రజా సమస్యలపై పనిచేస్తున్నారన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో వరదలు వస్తే ఆ ప్రభుత్వంఏరియల్ వాగ్దానాలు గాలిలోనే కలిసిపోయాయన్నారు.నేడుకూటమి ప్రభుత్వం వరద ప్రభావిత గ్రామాల్లో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రత్యేక సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు. సీఎం ఆదేశాల మేరకు మేరకు మంత్రులు,ఎమ్మెల్యేలు వరద ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ కంటికి రెప్పల కాపాడుకుంటున్నామన్నారు. ముంపునకు గురైన గృహాలను గుర్తించాలని అధికారులకు ఆదేశా లి చ్చామన్నారు. ప్రజలు ఎటువటి ఆందోళనకు గురవకుండా నిశ్చింతగా ఉండాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గ్రంధి పవన్ కుమార్ మండల టిడిపి అధ్యక్షులు మామిడి చెట్టి పెద్దిరాజు, కడలి గోపాలరావు, తాళ్ల నాగరాజు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత
# ఎమ్మెల్యే బడేటి చంటి,మేయర్ నూర్జహాన్



**ఏలూరు,మేజర్‌న్యూస్:**స్వచ్ఛత ప్రతిఒక్కరి బాధ్యతని ఎమ్మెల్యే బడేటిచంటి పునరుద్ఘాటించారు. స్వచ్ఛత కోసం కేవలం ప్రతిజ్ఞ చేస్తే సరిపోదనీ, ఆమాటలను వాస్తవంగా ఆచరించి చూపాలంటూ ఆయన హితవు పలికారు. ఏలూరులో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. 36వ డివిజన్‌లో శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం జరిగిన సభలో పరిసరాల పరిశుభ్రతలో ఉత్తమ పనితీరు కనపరిచిన నలుగురు శానిటరీ సిబ్బందికి ఒక్కొక్కరికి 5వేల రూపాయల చొప్పున తన సొంత నగదును ఎమ్మెల్యే చంటి అందజేశారు. వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడా మురుగునీరు నిల్వలేకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యకరమైన వాతావరణమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామన్నారు. మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు అవగాహనను పెంపొందించుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ భీమవరపు హేమ సుందరి సురేష్, డివిజన్ నాయకులు చల్లా విజయ్, డోలా పరశురాం, కేంగం లక్ష్మణరావు, పప్పుశెట్టి మోహన్, క్లస్టర్ ఇంచార్జ్ బొరోతు బాలాజీ, క్లస్టర్ కో ఇంచార్జ్ జాగాని సంతోషి,ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డిప్యూటి మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కమిషనర్ ఎ. భానుప్రతాప్, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, పార్టీ నగర ప్రధాన కార్యదర్శి రెడ్డి నాగరాజు కార్పొరేషన్ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రం కోసం మరో ఉద్యమం

**మొదటిపేజి తరువాయి**

ఆదిశగా అడుగులు వేయాలని త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి ఈ విషయాన్ని అఖిలపక్షం తరుపున మాట్లాడదామని అన్నారు. నరసాపురంలో జిల్లా కేంద్రానికి సంబంధించిన అన్ని హంగులు, విశాలమైన భూభాగం ఉన్నదని అద్దె భవనాలలో కార్యాలయాలు ఉండవలసిన అవసరం లేదన్నారు.

డాక్టర్ చిన్నమిల్లి సత్యనారాయణ రావు, కుక్కల మీరయ్య, కొండేటి రామకృష్ణారావు, పోలిశెట్టి శ్రీనివాస్, కోటిపల్లి సురేష్, చెన్నా రమేష్, కోనప రెడ్డి రంగారావు తదితరులు జిల్లా కేంద్రం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొల్లేరు గ్రామాలు వరద ముంపు బారిన పడకుండా ఉప్పుటేరు ప్రక్షాళన పనులు

**మొదటిపేజి తరువాయి**

చేస్తుందన్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో కొల్లేరులోకి పెద్ద ఎత్తున వరద చేరుతుందని అన్నారు. ఈ నీరంతా ఉప్పుటేరు ద్వారా సముద్రంలోకి వెళ్ళవలసి ఉందని, అయితే గుర్రపు డెక్క, తూడు మేటలు వేయటం వలన ఈ ప్రవాహానికి విగాథం కలిగిస్తుంది అన్నారు. ఉప్పుటేరు ప్రక్షాళన పనులు పూర్తిచేసి ఈ ప్రాంత వాసులకు ఎటువంటి ముప్పు బారిన పడకుండా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప్పుటేరు ప్రక్షాళనకు శాసనసభ ఉపసభాపతి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు,జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, భీమవరం జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, 50 సంవత్సరాలలో జరగని ఉప్పుటేరు ప్రక్షాళన పనులు ఈ ప్రాంత వాసులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఇంజనీరింగు బృందం,అధికారులు, నీటి సంఘాలు నాయకులు సంయమనంతో పని చాలా తొందరగానే జరుతుందని సంతోషం వ్యక్తం చేశారు.అలానే నియోజక వర్గంలోని డ్రైన్లలో కూడా ఎక్కడ గుర్రపుడెక్క గాని తూడు గాని లేకుండా ఎప్పటికప్పుడు మెషిన్లతో మరియు గట్ల మీద మెషిన్లతో రాత్రి పగలు అధికారులు, నాయకులు చిత్తం శుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు.

ఉప్పుటేరు ప్రక్షాళన పనులు వేగవంతంగా సాగుతున్నాయని ముంపుకు ఎక్కడ కూడా ఆస్కారం ఉండదని నీటి ప్రవాహం బాగానే ఉందని రాబోయే రోజులలో మరింతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. వీరి వెంట ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాష,పిషరీష్ డిడి బి.నరసయ్య,ఇంజనీరింగు బృందం, తహశీల్దారు యం.డి ఇబ్రహీం, ఇంచార్చి యంపిడివో ఆర్.ఫణీంద్ర, నీటి సంఘాలు చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులు,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రంగా విగ్రహానికి పేడ రాసిన గుర్తు తెలియని వ్యక్తులు..

**మొదటిపేజి తరువాయి**

డా.కామినేని శ్రీనివాస్ హుటాహుటిన అక్కడకు చేరుకొని విగ్రహానికి పాలాభిషేకం చేసి శుద్ధి చేసారు. ఈసందర్భంగా కామినేని మాట్లాడుతు సమాజంలో అల్లర్లు లేపటానికి కావాలని ఒక సామాజిక వర్గాన్ని ఉసుగొలపటానికి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఇలాంటి సంఘటనలు ఉపేక్షించబోనని వీలైనంత త్వరగా దోషులను పట్టుకుని నడిరోడ్డుపై నడిపించి తగిన బుద్ధి చెప్తానని అన్నారు.

రంగా అభిమానులు శాంతం వహించాలని దొషులు ఎవరైనా వదిలిపెట్టేది లేదని వారికి తగిన శిక్ష పడేలా చెయ్యటం నా బాధ్యత అని రాబోయే కాలంలో ఎవరైనా ఇలాంటి పనులు చెయ్యాలంటే వెన్నులో వణుకుపుట్టేల చేస్తాను అని అన్నారు. ఒక ఎమ్మెల్యే గా రంగా సేవలు మరువలేనివి అని ఎవరికి కలగనంత గౌరవం రంగాకి దక్కింది అని ఆయన ఒక కులానికే నాయకుడు కాదు బడుగు బలహీన వర్గాల వారందరికీ నాయకుడే, రెండు తెలుగు రాష్ట్రాలకి సంబంధించిన నాయకుడు వంగవీటి మోహన రంగా అని తెలిపారు. దోషులను మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారికి చట్టపరంగా శిక్ష పడేలా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి వరప్రసాద్ (బాబి) ఆంద్రాజు శ్రీనివాస్, కాళ్ల పాలెం బుజ్జి, చిట్టూరి రవీంద్ర, బూరు బోయిన శ్రీనివాస్, ఎన్డీఏ కూటమి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడు మండల బిజెపి అధ్యక్షుడిగా నక్కా నాగశివ



**నూజివీడు, మేజర్‌న్యూస్ :** నూజివీడు రూరల్ బిజెపి అధ్యక్షుడుగా నక్కా నాగశివ నియమితులైయ్యారు. శనివారం నూజివీడులో జరిగిన మండల పార్టీ సమావేశంలో ఈ మేరకు బిజెపి ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శులు గాదె రాంబాబు, నగరపాటి సత్యనారాయణ లు అధికారి కంగా ప్రకటించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం గాదె రాంబాబు, సత్యనారాయణలు మాట్లాడుతు సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై బిజెపి శ్రేణులు దృష్టి పెట్టాలని సూచించారు. అసంపూర్తిగా నిలిచిన పోలింగ్ బూత్ కమిటీల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. మండల కమిటీ నిర్మాణంలో మహిళలకు ప్రాధాన్యం కల్పించాలని సూచించారు. సెప్టెంబర్ 3న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ ఏలూరు రాకసెప్టెంబర్ 3 న ఏలూరు పర్యటనకు వస్తున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ కు ఘన స్వాగతం పలికేందుకు నూజివీడు అసెంబ్లీ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని నాయకులు కోరారు.

నూజివీడు మండల పార్టీ అధ్యక్షుడు నక్కా నాగశివ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జి.ఆర్.కె.రంగారావు,జిల్లా ఉపాధ్యక్షుడు బోను అప్పారావు, జిల్లా కోశాదికారి మాటూరి రవికాంత్, మండల పార్టీ ఇంచార్జ్ మల్లెపూడి రాజశేఖర్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు దొడ్డా నాగరాజు, మాజీ మండల అధ్యక్షులు నక్కా శ్రీనివాసరావు,నెక్కలపు కృష్ణా రావు, అగిరిపల్లి మండల కన్వీనర్ సొంగ రంగారావు, మొగదాటి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బుర్రే శ్రీఖర్, అంబటి మల్లేశ్వరరావు,మరీదు శ్రీకాంత్, పర్వతనేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో రాజు వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం, చీరలు పంపిణి





**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఆర్డీవో దాసిరాజు పుట్టినరోజు, పెళ్లిరోజు పేదల మధ్య జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. నరసాపురం ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన పుట్టినరోజును రిక్షా కార్మికుల మధ్య జరుపుకున్నారు. ఆ సందర్భంగా వారికి దుస్తులను అందజేశారు. శనివారం పెళ్లిరోజు సందర్భంగా మండ లంలోని రుస్తుం బాధ పంచాయతీలో లెప్రసీ కాలనీ వాసుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారందరికీ భోజనాలు ఏర్పాటు చేయడంతో పాటు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆర్డీవో రాజు మాట్లాడుతూ తాను విద్యార్థి దశ నుండి పుట్టినరోజు వేడుక పేదల మధ్య జరుపుకుంటున్నానని, వివాహ వార్షికోత్సవం కూడా పేదల మధ్య జరుపుకోవటమే ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ, జనసేన జిల్లా సహాయ కార్యదర్శి బందెల రవీ ంద్ర,ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొడ్డు కృష్ణ భగవాన్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి వి ఏ కుమార్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు టీ ఇజ్రాయెల్, రాంబాబు, గంట ఆనందరాజు, నాగిడి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. ఆర్డీవో లె ప్రసివాసులకు స్వయంగా భోజ నం వడ్డించారు. ఈ సందర్భంగా లెప్రసీ వాసులు ఆర్డీవోతో కేకు కట్ చేయించారు.

## ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన నోడల్ అధికారి



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని లిఖితపూడి, ఎల్బీ చెర్ల ఆరోగ్య కేంద్రాలను జిల్లా నోడల్ అధికారి డాక్టర్ గులాబ్ రాజ్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాలలో రికార్డులను పరిశీలించారు.

ప్రతిరోజు ఆరోగ్య కేంద్రాలకు వచ్చి వైద్య సేవలు చేయించుకునే వారి గురించి ఆరా తీశారు. ప్రధానమైన కేసులపై దృష్టి సారించాలని, వైద్యం కోసం కేంద్రాలకు వచ్చిన వారి పట్ల గౌరవంగా ప్రవర్తించాలని, వారికి అవసరమైన వైద్య సేవలను అందజేయాలన్నారు. ప్రభుత్వం ద్వారా లభించే సేవలు గురించి వివరించాల న్నారు.

ఈ కార్యక్రమాల్లో ఆరోగ్య కేంద్రాల నిర్వహకులతో పాటు ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మూడవ రోజుకు చేరిన రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు







**విజేతలను ప్రశంసించి, సత్కరించిన 11వ సహాయక జిల్లా సెషన్ జడ్జ్ షేక్ సికిందర్ భాష**

**పెంటపాడు, మేజర్‌న్యూస్:** ఆరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలు మూడవ రోజుకు చేరాయి. ఈరోజు వ్యక్తిగత, జంట పోటీలు నిర్వహించారు. వ్యక్తిగత విభాగంలో భాగంగా ట్రెడిషనల్ యోగాసన, ఫార్వార్డ్ బెండ్ ఇండివిడ్యువల్, బ్యాక్వర్డ్ బెండు ఇండివిడ్యువల్, ట్విస్టింగ్ ఇండివిడ్యువల్, ఆర్టిస్టిక్ యోగ విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఐదు రకాల వయస్సు విభాగాలలో జరిగిన పోటీలలో మహిళలకు పురుషులకు వేరువేరు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 23 జిల్లాల నుంచి యోగ సాధకులు పాల్గొన్నారు. ఇప్పటివరకు యోగాసనాలలో ప్రతిభ కనబరిచిన 48 మంది బంగారు, వెండి పతక విజేతలను ప్రకటించారు. వీరందరికీ 11వ సహాయక జిల్లా మరియు సెషన్ జడ్జ్ షేక్ సికిందర్ భాష చేతుల మీదుగా ప్రశంస పత్రాలు జ్ఞాపికలు అందజేశారు. సికిందర్ భాష మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయి నుండి దేశస్థాయికి, అక్కడనుండి ప్రపంచ స్థాయికి ఎదుగుతున్న యోగాను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని సూచించారు. మనం మాట్లాడడం కూడా ఒక విధమైన యోగాయని తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షురాలు రాధిక, సహాయ కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి మల్లికార్జున్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్, కాంపిటేషన్ మేనేజర్ కరిబండి రామకృష్ణ, నిర్వహణ డైరెక్టర్ రాఘవేంద్ర, అరా ఫౌండేషన్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు అపర్ణ ప్రసాద్, లయన్ ఎల్ ఐ సి త్రిమూర్తి, బాలగోపాల రామాంజనేయ రాజు, సుభద్ర, ద్వారంపూడి భాను ప్రసాద్, మల్లికార్జున రావు, సుజాత, నున్న నాగేశ్వరరావు, సూరిబాబు, ముత్యాల కృష్ణ, నరసింహారావు, వెంకటేశ్వర్లు, వై వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, తిరుపతి రాయి, త్రిమూర్తులు, కొత్త నాగరాజు యోగా బృందం పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో అటల్ ఎఫ్‌డిపి కార్యక్రమం



**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :**మండలంలోని సీతారాంపురం గ్రామంలోని స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్ ) కళాశాలలో ఐటి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏఐసిటి ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ అకాడమీ విభాగంలో "ఏఐ పవర్ సైబర్ ట్రీట్ ఇంటెలిజెన్స్ ద రోల్ ఆఫ్ జనరేటివ్ ఏఐ ఇన్ మోడ్రన్ సెక్యూరిటీ" అనే అంశముపై ఆరు రోజులు పాటు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమం ఈనెల 18న ప్రారంభమై శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి 174 మంది ప్రతినిధులు,దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల నుంచి ఫ్యాకల్టీ మెంబర్లు ,పరిశోధకులు ,వివిధ రాష్ట్రాల నుండి పరిశ్రమని పుణులు పాల్గొన్నారు.కళాశాల చైర్మన్ కె వి సత్యనారాయణ , కోశాధికారి కొండవీటి వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. సురేష్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.గోపీచంద్ పాల్గొన్నారు. కోఆర్డినేటర్లుగా డాక్టర్ ఆర్.వి.వి. ఎస్.వి. ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సిహెచ్.ఆర్. కే.రాజు వ్యవహరించారు.

## చిన్నారుల మానసిక, శారీరక అభివృద్ధికి ఆటల ద్వారా బోధన



**పెనుగొండ,మేజర్‌న్యూస్:**పెనుగొండ గ్రామంలోని పెనుగొండ 8వ అంగన్వాడీ కేంద్రంలో శనివారం రోజున ఈసీసీఈ (ఎర్లీ చైల్డ్ కేర్ మరియు ఎడ్యుకేషన్) డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెనుమంట్ర ప్రాజెక్టు సిడిపిఓ ఏ. కృష్ణకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిడిపిఓ మాట్లాడుతూ– అంగన్వాడీ కేంద్రాల్లో చేరే చిన్నారులు ఆటపాటల ద్వారా విద్యను అభ్యసించడం ఎంతో ముఖ్యమని, ఈ విధానాన్ని తల్లిదండ్రులు కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చిన్నారుల మానసిక, శారీరక అభివృద్ధికి ఆటల ఆధారిత బోధన చాలాఉపయోగకరమని వివరించారు. తల్లిదండ్రుల అవగాహన కోసం ప్రతి నెలా నాలుగో శనివారం ఈసీసీఈ డేని అంగన్వాడీ కేంద్రంలో నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లల ప్రగతిని తల్లిదండ్రులక ుతెలియజేస్తామని కూడా వెల్లడించారు. అలాగే మూడేళ్లు నిండిన పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జి. సుజాత, అంగన్వాడీ కార్యకర్త పి. సత్యవతి, ఆయా ఎన్. వాణితో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్డీవో దాసిరాజు వివాహ వార్షికోత్సవం



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** ఆర్డీవో దాసిరాజు వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం పలువురు ఉద్యోగులు, ప్రముఖులు, పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవోను కలిసి పుష్ప గుచ్చాడు అందజేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు వ్యక్తిగత కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంకు భాస్కర్ నాయుడు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మాజీ డిప్యూటీ సీఎం 'కొట్టు' పై వ్యక్తిగత దూషణలు చేస్తారా?

**– ఘాటుగా స్పందించిన వైఎస్ఆర్సిపి నాయకులు**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం వైయస్సార్సిపి కార్యాలయంలో పత్రికా సమావేశంలో వైయస్సార్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు కూటమి నేతలపైన, కాంగ్రెస్ నేతపైన పలు విమర్శలు చేశారు. గత కొద్ది రోజులుగా మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యన్నారాయణను ఏకవచనంతో ధూషిస్తున్నారని, కొట్టు సత్యనారాయణ ఈ నియోజకవర్గానికి ఏమి చేశాడని పరుష పదజాలాలతో మాట్లాడుతం సరికాదు అంటూ ఘాటుగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కర్రి భాస్కరరావు, ముప్పిడి సంపత్, చెన్న జనార్దన్ రావు, చిటికన ప్రసాదు, బి శ్రీనివాసరావు, ధర్మరాజు పలువురు నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. శాసనసభ్యులు దానాలు చేస్తున్నారు మీరేం చేశారు? అని అడుగుతున్నారు. దానాలు చేయవలసిన స్థితి లేకుండానే అనేక సంక్షేమ కార్యక్రమాలు తమ ప్రభుత్వం కార్యకర్తలకు అందించిందని చెన్నా జనార్దన్ రావు అన్నారు. కనీసం ఏ హోదా లేని వ్యక్తులు కూడా మాజీ ఉప ముఖ్యమంత్రి పై అనవసరమైన ప్రేలాపాలన చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. శాసనసభ్యుల మెప్పుకోసం దిగజారుడు రాజకీయాలు చేయనవసరం లేదని, ఈ నాయకులందరూ తమ నాయకుల వద్ద, కొట్టు సత్యనారాయణ వద్ద శిష్యరికం చేసిన వారేనని, మూడు రంగులు కలిస్తే ఈ పాలన వచ్చిందని తెలియజేశారు. ఇప్పటికీ తమ వైసీపీ పార్టీకి రాష్ట్రంలో 40 శాతం ఓటు బ్యాంకు ఉందని, ఏడు పర్యాయాలు తమ నేత శాసనసభ్యులుగా బి ఫామ్ తెచ్చుకోగలిగారు అంటే అది ఆయన సమర్థత అని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేసి డిపాజిట్లు కూడా తెచ్చుకోలేని వ్యక్తులు అనవసర మాటలు మాట్లాడడం తగదని సూచించారు. కూటమి నేతల గురించి మాట్లాడుతూ మీరు 100 మంది వచ్చినా మేము పదిమందితో సమాధానం చెప్పగలమని, భవిష్యత్తులో ఇటువంటి ప్రేలాపనలు చేయవద్దని నాయకులు సూచించారు. సమస్య వచ్చినప్పుడు మీ పనులు చేయించుకుని, ఇప్పుడు మాజీ ఉపముఖ్యమంత్రిని ధూషించటం సరికాదని నరిసే సోమేశ్వరరావుకు, మార్నీడి బాబ్జికి సూచించారు.

# నీటి పరీక్షలను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**కలిదిండి, మేజర్‌న్యూస్ :** కలిదిండి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం రక్షిత త్రాగునీటి విశ్లేషణ పరీక్షలను ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు కలిదిండి జిల్లా పరిషత్ హైస్కూల్‌కి విచ్చేసిన జిల్లా కె.వెట్రిసెల్వి విద్యార్థినులతో కలిసి నీటి పరీక్షలను పరిశీలించారు. హైస్కూల్ కు సరఫరా అయ్యే త్రాగునీరు సురక్షితమా కాదా అన్నది పరీక్షలలో తేలుతుందని, నీటిలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువ ఉంటె అది త్రాగేందుకు అంత సురక్షితం కాదని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు విద్యార్థినులకు తెలియజేసారు. హైస్కూల్‌కు సరఫరా అయ్యే త్రాగునీటిలో ఎటువంటి కాలుష్య కారకమైన హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు మరియు వివిధ రసాయన, పారిశ్రామిక కాలుష్యాలూ, ఫ్లోరైడ్ వంటివి లేవని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు తెలియజేసారు. రక్షిత త్రాగునీటి వనరులలో నీటిని,పాఠశాలలకు సరఫరా అయ్యే త్రాగునీటిని ఎప్పటికప్పుడు పరిశీలించి పరీక్షించాలని, కాలుష్య కారకాలు లేని త్రాగేందుకు అనువైన నీటిని మాత్రమే సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత





**భీమవరం జైత్ర బిజినెస్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో 5 వేలు వినాయక ప్రతిమలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అంజిబాబు, మండలి చైర్మన్ మోషేన్ రాజు**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు సమిష్టగా కృషి చేయాలని, పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు అన్నారు. జైత్ర బిజ్ సొల్యూషన్స్ (భీమవరం డాట్ కామ్), వెస్ట్ బెర్రీ స్కూల్, శ్రీభగవాన్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో 5 వేల ఉచిత మట్టి వినాయక ప్రతిమలను జెపి రోడ్డులోని శ్రీభగవాన్ ప్లాజా వద్ద ఎమ్మెల్యే అంజిబాబు, మండలి చైర్మన్ మోషేన్ రాజు పంపిణి చేశారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ భారతీయులందరూ సంప్రదాయంగా జరుపుకునే తొలి పండుగ వినాయక చవితి అని, ఆచవితి వేడుకలకు వేలాది విగ్రహాలను ఉచితంగా అందించడం గొప్ప విశేషమని, గత 13సంవత్సరాలుగా ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు సుబ్బరాజును అభినందించారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మట్టి విగ్రహాలను పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం.. అనే నినాదంతో ప్రతిఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. మండలి చైర్మన్ మోషేన్ రాజు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలనే సంకల్పంతో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం అభినందనీయమని, ప్రతిక్షణం వాతావరణ కాలుష్యంతో మనిషి జీవిస్తున్నాడని, శబ్ద, జల వాయువు కాలుష్యాలతో అంతుపట్టని వ్యాధులు సంక్రమిస్తున్నాయని, వినాయక చవితి పూజలో మట్టి విగ్రహాలతోనే పూజించి పర్యావరాన్ని కాపాడాలని అన్నారు. వెస్ట్ బెర్రీ స్కూల్ డైరెక్టర్ నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, శ్రీభగవాన్ ట్రేడర్స్ నడింపల్లి వెంకట రామరాజు, టీడీపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను మట్టి విగ్రహాలతోనే చేయాలనీ, జైత్ర బిజినెస్ సొల్యూషన్స్ సంస్థ గత 13 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కలిదిండి బంగార్రాజు, శివరామరాజు, కారుమూరి సత్యనారాయణ మూర్తి, కొమ్ము శ్రీనివాస్, ఆశా కిరణ్, వెస్ట్ బెర్రీ స్కూల్, ఆదిత్య స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రంగా విగ్రహానికి అపచారం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు

**వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు డిఎన్ఆర్ డిమాండ్**



**కలిదిండి, మేజర్‌న్యూస్:** శుక్రవారం అర్ధరాత్రి కలిదిండి మండలం సానరుద్రవరం గ్రామ ప్రధాన సెంటర్ నందు ఉన్న బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహానికి గుర్తు తెలియని వ్యక్తులు ముసుగు ధరించి దుశ్చర్యలకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు( డి ఎన్ ఆర్ ) రంగా విగ్రహానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా డిఎన్ఆర్ మాట్లాడుతు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా విగ్రహానికి అవమానించడం దుర్మార్గమని, రంగా ఆశయాలను పుణికి పుచ్చుకొని యువతరం ముందుకు వెళుతుందని, అటువంటి మహనీయుని అవమానపరచడం దురదృష్టకరమని, ఈ దుర్ఘటనకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు త్వరగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శి చిట్టూరి మురళీకృష్ణ ,రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి, ముదినేపల్లి మండలం ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి,కలిదిండి మండలం ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి గాదిరాజు మణి కిషోర్ వర్మ(కిట్టు), సింగంశెట్టి రాంబాబు, నియోజకవర్గ, మండల,గ్రామస్థాయి, నాయకులు కార్యకర్తలు,రంగా అభిమానులు పాల్గొన్నారు.

## వినాయక చవితి మండపాలకు అనుమతులు తప్పనిసరి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లి గూడెం పట్టణంలో రానున్న వినాయక చవితి వేడుకలు సందర్భంగా నిర్మించే మండపాలు నిర్వాహకులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తాడేపల్లిగూడెం పట్టణ సీఐ ఆది ప్రసాద్ తెలిపారు. చవితి వేడుకలు ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలకుండా నిర్వహించుకోవాలని, రోడ్లను బ్లాక్ చేయకుండా మండపాలు నిర్మించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఊరేగింపు సమయంలో మద్యం సేవించకూడదని, డీజేలు లేకుండా ఊరేగింపులు చేయాలని కమిటీలకు సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, మండపాల వద్ద మహిళలకు ఇబ్బందులు కలక్కుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉత్సవ కమిటీలతో కౌన్సెలింగ్ నిర్వహించి సూచనలు చేసినట్లు సిఐ తెలిపారు. పోలీసు వారి సూచనలు పాటించకుండా ఉత్సవాలు నిర్వహిస్తే వారిపై ప్రభుత్వ ఆదేశానుసారం కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ ఆది ప్రసాద్ హెచ్చరించారు.

## చిన్న వెంకన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తి



**ద్వారక తిరుమల,మేజర్‌న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి హైకోర్టు న్యాయమూర్తి వి సుజాత కుటుంబ సభ్యులతో శనివారం ఉదయం విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా ప్రదక్షిణల అనంతరం బంగారు వాకిటిన ప్రవేశించి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలుకి స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు. అనంతరం ఆలయ ఈవోఎన్వి సత్య నారాయణ మూర్తిస్వామివారి జ్ఞాపికను అందించారు.ఈ క్రమంలో ఏఈఓ నటరాజరావు ఆలయ సిబ్బంది ఉన్నారు.

# పరిశుభ్రత జిల్లాగా ఏలూరు తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉంది






**స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా**
**వర్షాకాల పరిశుభ్రత థీమ్ తో నిర్వహించారు**
**పదవ తరగతి విద్యార్థులకు మంచినీటి పరీక్షలపై పాఠాలు చెప్పిన జిల్లా కలెక్టర్**
**పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్**

**కలిదిండి/కైకలూరు, మేజర్‌న్యూస్:** కలిదిండిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా కార్యక్రమంలో మొక్కలను నాటారు. విద్యార్థులకు చేతులు శుభ్రత కార్యక్రమాన్ని స్వయంగా జిల్లా కలెక్టరు పరిశీలించారు. మంచినీటి ఫిల్టరు పాయింట్లను పరిశీలించి అధికారులకు దిశనిర్దేశం చేశారు.పదవతరగతి విద్యార్థులకు స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర,మంచి నీటి పరీక్షలపై జిల్లా కలెక్టరు పాఠాలు చెప్పి, సమాధానాలను రాబట్టారు. పారిశుధ్య కార్మికులు సన్మానాలు చేశారు.విద్యార్థి, విద్యార్థులుచే చెప్పట్టిన ర్యాలీని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, కైకలూరు ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ సంయుక్తంగా జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్రంలోనే పరిశుభ్రత ఏలూరు జిల్లాగా తీర్చి దిద్దుటకు మనమంతా కలసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు భారిన పడకుండా ఉండేందుకు పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చేపట్టాలని కలెక్టరు పిలుపునిచ్చారు.డ్రైన్లు క్లీనింగు, పారిశుధ్యం ప్రధానాంశంగా తీసుకోవడం జరిగిందని, ఇందులో భాగంగా నీటి నిల్వాలు లేకుండా చూడడం దోమల నివారణకు మందులు స్ప్రే చేయాలన్నారు.నీటి నాణ్యతలను పరీక్షించడం, పాఠశాలల్లో హాండు వాష్ పై అవగాహన కలిగించడం తదితర కార్యక్రమాలు ప్రతి రోజు జరిగేలా చూడాలని అన్నారు.విద్యార్థులకు చిన్న నాటి నుండే పర్యావరణంపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించడం ద్వారా ప్లాస్టిక్, క్యారీబాగులు వాడకాన్ని సమర్థవంతంగా నిరోధించ వచ్చని .ప్లాస్టిక్ నిర్మూలనలో పారిశుధ్యాన్ని మెరుగు పరచడంలో క్లాప్ మిత్రాల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టరు పేర్కొన్నారు. సమాజానికి చేస్తున్న పారిశుధ్య సేవలు వలనే నేడు మనం ఆరోగ్యంగా ఉంటున్నామని,మన వంతు చెత్త వేయకుండా వారికి తోడ్పాటు నివ్వాలని హితవు పలికారు.మన తరం ప్రజలు చేస్తున్న పొరపాట్లు రాబోయే తరాలకు నష్టాన్ని కలిగించ రాదన్నారు. చెత్తతో భూమి, వాయువు,జలాలు కాలుష్యం కాకుండా ప్రజలు, పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి మాసంలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏదో ఒక అంశం తీసుకుని అందరినీ భాగస్వామ్యం చెయ్యడం మంచి ఆలోచన అన్నారు.మార్పు ఒక్కరోజు తోనే సాధ్యం కాదని నిరంతర ప్రక్రియ ద్వారానే ఏ కార్యక్రమం అయినా విజయవంతం అవుతుందని అన్నారు.నేటి విద్యార్థులు చైతన్యంతో భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలని కోరారు.ప్రకృతికి ఎలాంటి హానిలేని శ్రేయస్కరమైన గుడ్డ సంచులు, స్టీల్, కాగితపు గ్లాసులనే వాడాలన్నారు. ప్రకృతిని ప్రేమించే వారిగా నేటి విద్యార్థులు ఎదగాలని ఆయన సూచించారు. రానున్న తరాలు కొరకు పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే పర్యావరణాన్ని పరిరక్షించు కోగలమని,మనం నివాసం, నివసించే చుట్టూ పక్కల ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని. మానవ మనుగడకు పెనుభూతంగా మారుతున్న ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్,జెడ్పీ సిఈవో యం.శ్రీహరి, వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాష,డిపివో కె.అనురాధ,పిషరీష్ డిడి బి.నరసయ్య, తహశీల్దారు యం.రామకృష్ణ, యంపిడివో ఆర్.ఫణీంద్ర, వివిధ శాఖలు అధికారులు,పాఠశాల హెచ్ యం బి.స్వర్ణ కుమారి,సర్పంచి యం.మారుతి ప్రసన్న,విద్యార్థి, విద్యార్థులు,ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి జేసి సాట్ 2025 స్కాలర్‌షిప్ ఆప్టిట్యూడ్ టెస్ట్



**నరసాపురం, మేజర్‌న్యూస్:**జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జేసీసాట్ 2025 %-% నేషనల్ లెవెల్ స్కాలర్‌షిప్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ను శుక్రవారం నిర్వహించారు. వందలాది మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు.చినమమిడిపల్లి హై స్కూల్, లెనిన్ హై స్కూల్, ఆదిత్య స్కూల్, ఆదిత్య కాలేజ్, గౌతమి కాలేజ్, సూర్య కాలేజ్ తదితర విద్యాసంస్థల విద్యార్థులు పరీక్ష రాశారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్ అవకాశం కల్పించడం ఈ పరీక్ష యొక్క ప్రధాన ఉద్దేశ్యం నర్సాపురం ప్రెసిడెంట్ పెన్మెత్స వెంకట సుబ్బ రాజు తెలిపారు.విజయవంతంగా "జాతీయ స్థాయి స్కాలర్‌షిప్ పరీక్ష విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు, భవిష్యత్తు విద్యలో ముందుకు సాగేందుకు దోహదపడుతుంది. జేసీఐ విద్యార్థుల అభివృద్ధి కోసం ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుంది" ఆయన తెలిపారు.

# కూటమి ప్రభుత్వం హామీలన్నీ అమలు చేయాలి



**పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం,**
**ఏఐటీయూసీ కోశాధికారి కోడే సాయి బాలాజీ**

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** హౌసింగ్ బోర్డు గొల్లగూడెం బాలదుర్గమ్మ గుడి సెంటర్లో శనివారం రాష్ట్ర కమిటీ, ఏఐటీయూసీ పిలుపుమేరకు భవన నిర్మాణ కార్మికులు సీఎం నారా చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి పెండింగ్ లో ఉన్న 46వేల పెండింగ్ క్లెయిమ్స్ క్లియర్ చేయాలని కోరుతూ రామిశెట్టి శ్రీను,గాది తాతముని, రామిశెట్టి నాగు ఆధ్వర్యంలో ఉత్తరాలు రాశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కోడే సాయి బాలాజీ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల గత సంవత్సర కాలంగా ఎంతో ఆశగా కూటమి ప్రభుత్వం వైపు ఎదురు చూస్తున్నారు. పెండింగ్ క్లెయిమ్స్ విడుదల చేస్తారని భవన కార్మికులబోర్డుకి మళ్లీ మంచి రోజులు వస్తాయని ఎదురు చూస్తున్నారు. సంక్షేమ బోర్డులో 3వేల కోట్ల రూపాయలు ఉన్నాయని, దాంట్లో ఒక 115 కోట్లు మాత్రమే ఈ పెండింగ్ క్లెయిమ్స్ విడుదలకు ఖర్చవుతాయని తెలిపారు. బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు, బోర్డు మీటింగ్లు జరుగుతున్నప్పటికీ అసిస్టెంట్ లేబర్ ఆఫీసులలో క్లెయిమ్స్ అప్లికేషన్ లేబర్ ఆఫీసులో తీసుకోవడం లేదు.

దీనివల్ల వేలాదిమంది అర్హులు లబ్ధిదారులు బోర్డు రూల్స్ నిబంధనవల్ల నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కడకట్ల కొండయ్య చెరువు, హౌసింగ్ బోర్డ్, గొల్లగూడెం చెందిన కార్మికులు పాల్గొన్నారు.

# జీవన ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు





**పెదవేగి, మేజర్‌న్యూస్:** పెదవేగి మండలంలోని పెద్దకడిమి గ్రామం పరిధిలో జీవన ఎరువుల వాడకం పై శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఏవో డిఆర్సి ఉష ముఖ్యఅతిథిగా ఇచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఅధిక రసానికి ఎరువులు వాడటం వల్ల భూమి యొక్క ఆరోగ్యం దెబ్బతింటుందని మరియు భూమిలో ఉన్న సహజ సిద్ధమైన పంటకు ఉపయోగపడే సూక్ష్మజీవులు చనిపోతాయని రైతులకు వివరించారు. అదేవిధంగా విచ్చలవిడిగా పురుగు మందులు పంటపై పిచికారి చేయడం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని రైతులకు అవగాహన కల్పించారు.రైతులకు జీవన ఎరువులు 100% సబ్సిడీతో ఇవ్వడం జరిగింది .మరియు అలాగే అపరాల పంటల వల్ల తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడి ఎక్కువ లాభం కలుగుతుందని రైతులకు తెలియజేసి పంట మార్పిడి ద్వారా తెగుళ్లు పురుగులను రాకుండా పంటను కాపాడుకోవచ్చు అని రైతులకు తెలిపారు.అలాగే 100% సబ్సిడీతో మినుములు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగ పంచుకోవాలని సూచించారు.

# గుణ్ణంపల్లి హైస్కూల్‌లో స్వర్ణఆంధ్ర -స్వచ్ఛఆంధ్ర



**ద్వారకతిరుమల, మేజర్‌న్యూస్:** మండలంలోని గుణ్ణంపల్లి హై స్కూల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ప్రార్ధనా సమావేశంలో ప్రతిజ్ఞ చేసారు. ప్రధానోపాధ్యాయులు డి. వరప్రకాశం స్వచ్ఛత కొరకై సందేశం ఇచ్చారు. విద్యార్థులు పాఠశాల ప్రాంగణం వారి తరగతి గదులు పరిశుభ్రత కొరకై శ్రమదానం చేసారు.అలాగే విద్యార్థులకు షుగర్ తో కలిసిన పదార్థాలు అతిగా తింటే వచ్చే అనర్థాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# మత్తు పదార్థాలతో భవిష్యత్తు నాశనం

**ప్రోగ్రాం మేనేజర్ జి.శేఖర్ బాబు**





**ముదినేపల్లి మేజర్‌న్యూస్ :** మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటికి అలవాటు పడితే భవిష్యత్తు నాశనం అవుతుందని నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గొల్లమూడి శేఖర్ బాబు విద్యార్థులకు హితవు పలికారు. నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో వడాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలను స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదట సరదాగా తీసుకునే మత్తు పదార్థాలు క్రమేపి నియంత్రణ కోల్పోయి వాటికి బానిసలవుతారన్నారు. మత్తు పదార్థాల వల్ల క్యాన్సర్,శారీరక అనారోగ్యం పరిస్థితుల బారినపడి త్వరగా మరణిస్తారని ముదినేపల్లి హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ సుధారాణి విద్యార్థులకు అవగాహన కల్పించారు. నీ తోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ ఎం లీలావతి మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థులు ఒకసారి దూమపానం , మద్యం సేవించడం , గంజాయి , గుట్కా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఏకాగ్రతను కోల్పోయి మానసికంగా కృంగిపోవడం జరుగుతుందన్నారు. ఇది నేర ప్రవృత్తి వైపు కూడా ప్రేరేపిస్తుందని మాదకద్రవ్యాలకు అలవాటు పడిన యువతను డి అడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకురావచ్చన్నారు. నూజివీడు మండలం పోలసానపల్లిలో బోస్కో డీఅడిక్షన్ కేంద్రాన్ని ఉచితంగా సంప్రదించ్చని ఫోన్ నెంబర్ 9490492020 తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వి ప్రభుదాస్ , విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# వర్మ ఆసుపత్రిపై ఆరోపణలకు సవాల్ విసిరిన చైర్మన్ డాక్టర్ పి.ఆర్.కె. వర్మ

## ఆరోగ్యశ్రీ అమలుపై నిజనిర్ధారణకు సిద్ధమని ప్రకటన



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరంలోని వర్మ ఆసుపత్రిపై రోగుల వద్దనుంచి డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలపై ఆసుపత్రి అధినేత డాక్టర్ పి.ఆర్.కె. వర్మ స్పష్టతనిచ్చారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఆసుపత్రి సిబ్బంది లేదా వైద్యులు ఎవరి నుండి ఒక్క రూపాయి కూడా వసూలు చేయలేదని ఘాటుగా ఖండించారు. తాను ఈ విషయాన్ని సవాల్‌గా తీసుకున్నానని, నిజనిర్ధారణకు ఎప్పుడైనా సిద్ధమని ఆయన ప్రకటించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కిడ్నీ రోగులు ఆందోళన చేయడంతో, ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకుని దయాలసిస్ సేవలు కొనసాగించమని ఆదేశించారు. అనంతరం ఈ అంశంపై వర్మ ఆసుపత్రి తరఫున వివరణ ఇచ్చారు.డాక్టర్ వర్మ మాట్లాడుతూ, "ఇప్పటికే ఈ ఏడాది ఏప్రిల్లో ఆరోగ్యశ్రీ ట్రస్ట్‌కు చెందిన ఇద్దరు ప్యానెల్ డాక్టర్లు మా ఆసుపత్రి పరిశీలించి, రోగులతో మాట్లాడారు. ఆ సమయంలో కూడా ఒక్కరిపై అయినా డబ్బులు తీసుకున్నామని నిర్ధారణ కాలేదు" అని తెలిపారు.ఆయన వివరాల ప్రకారం, ఆగస్టు 21న సాయంత్రం ప్రభుత్వంచే ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకాన్ని నిలిపివేస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో కొత్త రోగులకు ఆరోగ్యశ్రీ కింద చికిత్స ఇవ్వడం నిలిపివేశారు. అయితే, ఇప్పటికే దయాలసిస్ సేవలు పొందుతున్న 175 మంది పాత రోగులకు వైద్య సేవలు ఆపలేదని స్పష్టం చేశారు.వర్మ ఆసుపత్రిలో 20 దయాలసిస్ మిషన్లు పనిచేస్తున్నాయని, రోజూ 60%-%70 మంది రోగులకు చికిత్స అందిస్తున్నామని చెప్పారు. పథకం రద్దు అయినప్పటికీ, ఆగస్టు 22న కూడా 45మంది దయాలసిస్ రోగులకు వైద్యసేవలు అందించామని, ఇది తమ నిబద్ధతకు నిదర్శనమని వర్మ స్పష్టం చేశారు.అదేవిధంగా, ఆరోగ్యశ్రీ నిలిపివేయడంతో ఐదుగురు గుండె రోగులకు పథకం వర్తించలేదని,వారు ప్రైవేటుగా డబ్బులు చెల్లించి ప్రస్తుతం చికిత్స పొందుతున్నారని తెలిపారు. మా ఆసుపత్రిలో ముగ్గురు కార్డియాలజిస్టులు, నలుగురు గైనకాలజిస్టులు, ప్రముఖ నెఫ్రాలజిస్ట్ ఎప్పుడైనా అత్యవసరంగా సేవలు అందించేలా సిద్ధంగా ఉంటారు" అని చెప్పారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యశ్రీ నిలువరించడం వల్ల రోగులకు ఆర్థిక భారం పెరగవచ్చని ఆయన అంగీకరించారు. అయితే, ప్రభుత్వం నిర్ణయాల ప్రకారం తాము అమలు చేయాల్సి వస్తోందని, ఆసుపత్రి తరఫున ఎలాంటి అక్రమ వసూళ్లు లేవని వర్మ మరోమారు ధృవీకరించారు.

# ప్రతి గ్రామం స్వచ్ఛ ఆంధ్రగా మారాలి



**వైద్య అధికారిని గాయత్రి**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** గ్రామంలో పరిసరాలన్నీ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రగా తయారు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని జీలుగుమిల్లి వైద్యాధికారులు డాక్టర్ గాయత్రి, డాక్టర్ మణికంఠేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం జీలుగుమిల్లి పిహెచ్ సి ప్రాంగణంలోని పారిశుధ్య పనులు చేశారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని అన్నారు. ప్రతి గ్రామం, ప్రతి పట్టణం పరిశుభ్రంగా ఉండడం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతోందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర ద్వారా పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే కాకుండా, పట్టణాభివృద్ధి, రోడ్లు, నీటి వసతి, విద్య, ఆరోగ్యం, మహిళల శ్రేయస్సు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదు ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాసరాజు, పీహెచ్ఎన్ నాగమణి, హెచ్.వీలు నాగరత్నం, ఆదిలక్ష్మి, నాగేశ్వరరావు, కూరం ప్రసాద్, ఏఎన్ఎం లు ఎం ఎల్ హెచ్ పిలు ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం

## ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ పిలుపు




**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** గ్రామంలోని పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటామని ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ గ్రామస్తులకు సూచించారు. శనివారం పి అంకంపాలెం లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా గ్రామం వీధులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్ధ జగ్గారావు, ఉప సర్పంచ్ పాలగాని నాగరాజు, టిడిపి గ్రామ వైస్ ప్రెసిడెంట్ ఈడ ఎంకన్న బాబు, యూత్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, సచివాలయం సెక్రటరీ ఏఎన్ఎం ఆశ వర్కర్ రజిని అగ్రికల్చర్ అసిస్టెంట్ దుర్గ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సురేష్, డిజిటల్ అసిస్టెంట్ కృష్ణ, గ్రామస్తులు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ప్రాముఖ్యతను వివరించాలి



న్యాయమూర్తి గంగరాజు

**నర్సాపురం, మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 13వ తారీకు న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని,కక్షిదారులకు సమన్యాయం అందించుటలో పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) జి.గంగరాజు అన్నారు. శనివారం కోర్ట్ హాల్ నందు పోలీసు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ పడతగిన కేసులను ముందుగా గుర్తించి ఇరుపార్టీలకు నోటీసులు ఇచ్చి మధ్యవర్తిత్వం నిర్వహించడం వల్ల కొన్ని కేసులను రాజీ చేయవచ్చునని, లోక్‌అదాలత్ ప్రాముఖ్యతను, ముఖ్యోద్దేశం కక్షిదారులకు వివరించాలని,ఇప్పటికే గ్రామాలలో పారాలీగల్ వాలంటీర్స్‌ద్వారా లోక్‌అదాలత్ ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగిందన్నారు. కోర్టు సముదాయంలో ప్రతి రోజు జరుగుతున్న మధ్యవర్తిత్వాని ఉపయోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఆర్.వరలక్ష్మి, అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఎస్. రాజ్యలక్ష్మి ,నరసాపురం పట్టణ గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్లు బి. యాదగిరి, దుర్గాప్రసాద్,ఎక్సైజ్ సబ్ ఇనస్పెక్టర్ ఖాసీం,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిద్ధార్థ, నర్సాపురంటౌన్, మొగల్తూరు, సబ్ ఇన్స్పెక్టర్లు టి .వి సురేష్, వాసు, నర్సాపురం కోర్ట్ లైజన్ అధికారి సూర్య భాస్కర్ రావు ఆయా పోలీస్ స్టేషన్ లకు చెందిన కోర్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫోటో వీడియో గ్రాఫర్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** ఫోటో వీడియో గ్రాఫర్స్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా శనివారం వారు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన అధ్యక్షులుగా రాగం సత్యనారాయణ, కార్యదర్శి రేపాకుల కనకారావు, ట్రెజరర్ కర్పూరం దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ గా సోదెం శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా వీరంకి నాగరాజు, పిఆర్వో మహేష్ రెడ్డి, సభ్యులు తాటి బాలు ప్రమాణ స్వీకారం చేశారు. గౌరవ అధ్యక్షులుగా కొండపల్లి వెంకటేశ్వరరావు, గూడెల్లి రవి, కొప్పుల నాగరాజు ను నియమించినట్లు తెలిపారు. ఏలూరు జిల్లా అధ్యక్షులు వి ఆర్ చిన్ని, జిల్లా కార్యదర్శి ప్రదీప్ కుమార్, ట్రెజరర్ రమణమూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సూరిబాబు, పి ఆర్ ఓ సిద్ధయ్య ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ భవనం కోసం జిఎస్ఎం ఫౌండేషన్ ద్వారా గద్ద మణుగు రవికుమార్ తన తల్లి తండ్రుల పేరుతో మూడు సెంట్లు పట్టా భూమిని గౌర శాసనసభ్యులు చిర్రి బాలరాజు చేతుల మీదుగా ఇవ్వనున్నట్లు ప్రకటించారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గద్దమణుగు రవికుమార్ కు ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపారు.

# పామాయిల్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## జిల్లా గౌరవ అధ్యక్షులు పి.రామకృష్ణ డిమాండ్



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** పామాయిల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పామాయిల్ కార్మికులు డిమాండ్ చేశారు. శనివారం జీలుగుమిల్లి మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. జీవరత్నం మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో సుమారు పదివేల మంది పామాయిల్ గెలలు, మట్టలు కోసే కార్మికులు ఉన్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. వీరితోపాటు లోడింగ్,అన్లోడింగ్ చేసే కార్మికులు మరో రెండు వేల మంది పైగా ఉంటారని తెలిపారు. వీరందరినీ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ కార్మికులుగా గుర్తించాలని కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే జిల్లాలో టీ నర్సాపురం చింతలపూడి జంగారెడ్డిగూడెం జీలుగుమిల్లి తదితర మండలాల్లో పామాయిల్ కార్మికులు గెలలు కోస్తూ విద్యుత్ షాక్ గురై తోటల్లో విషం పాములు పురుగులు కాటేయడంతో చాలామంది కార్మికులు చనిపోవడం వికలాంగులుగా మారడం జరుగుతుందన్నారు. ఇలాంటి నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ కనీసం పట్టించుకోకపోవడం కార్మికుల పట్ల దుర్మార్గంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. పామాయిల్ గెలలు నరికే కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యాల ద్వారా గ్రూప్ ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రమాదాలు జరిగినప్పుడు కనీసం ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడం రెండోది నష్టపరిహారం ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. ఇటీవల ఏలూరు జిల్లాలో సుమారు పదిమంది పామాయిల్ కార్మికులు విద్యుత్ షాక్ తగిలి చనిపోయారని వారికి రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పామాయిల్ కార్మికుల్ని కార్మికులకు గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరిగినప్పుడు వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు శ్రీను, రాంబాబు, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర కేసరి జీవితం అందరికీ ఆదర్శం



పెనుమంట్ర, మేజర్ న్యూస్ : మద్రాస్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం అందరికీ ఆదర్శం అని విశ్రాంత ఎం.ఈ.ఓ. వెలివెల శ్రీ రామకృష్ణఅన్నారు.శనివారం మండలంలోని నెగ్గిపూడి శివారు వనంపల్లిప్రైమరీ స్కూల్ వేదికగా స్థానిక బ్రాహ్మణ సేవా మిత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి జయంతి వేడుకలుజరిపారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఆయన జీవిత చరిత్ర, స్వతంత్ర ఉద్యమంలో ఆయనచేసిన పోరాటాలు, మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు మొదలుగునవి పిల్లలకు వివరించారు. బ్రాహ్మణ సేవా మిత్ర ట్రస్ట్ ప్రెసిడెంట్ వెలివెల శ్రీరామ క్రృష్ణ వైస్ ప్రెసిడెంట్ ఎర్రమిల్లి ఓం సాయి జాయింట్ సెక్రటరీ కవికొండల రామారావు ట్రైజరర్ అమృత వాక్కుల సత్యనారాయణ , హెచ్. ఆర్.డి ప్రింట్ అండ్ ప్రెస్ మీడియా ప్రజారాజు నాగేశ్వర్, గౌరవ అధ్యక్షులు తోలేటి శ్రీనివాసరావు, సలహా దారుడు తోలేటి సుధీర్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,సభ్యులు పాల్గొన్నారు.

## చర్చి నిర్మాణానికి ఆర్థిక సాయం చేసిన వైసీపీ నేత వడ్డీ రఘురాం నాయుడు



తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్: తాడేపల్లిగూడెం రూరల్ మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన స్థానిక ప్రజలు సుమారు 50 మంది శనివారం వైసిపి రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు మాజీ అప్పడ వైస్ చైర్మన్ వడ్డీ రఘురాం నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గ్రామం లోని చర్చ్ (రక్షణ సైన్యం) నిర్మాణానికి సహకారం కోరగా వైసిపి వడ్డీ రఘురామ్ నాయుడు స్పందించి వారికి ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా రఘురాం నాయుడు మాట్లాడుతూ భవిష్యత్తు లో ఏ సహాయం కావలసిన నా సహకారం ఎల్లపుడు ఉంటుంది అని వారికి హామీ ఇచ్చారు ఈ సందర్భంగా రామన్నగూడెం ప్రజలు వడ్డీ రఘురాం నాయుడు సాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలమూరు సొసైటీలోని రైతులకు రూ.7లక్షల 63 వేల నిధులు



**పెనుమంట్ర, మేజర్ న్యూస్** :పోలమూరు సొసైటీలోని 424 మంది రైతులకు3 శాతం పావలా వడ్డీ క్రింద ప్రభుత్వం నుండి7 లక్షల 63 వేల 154 రూపాయలు నిధులు వచ్చాయని సొసైటీ చైర్మన్ కండిబోయిన శ్రీనివాస్ అన్నారు.శనివారం స్థానిక సొసైటీ ప్రాంగణంలో రైతులకుచెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో సొసైటీ సభ్యులు చీపురుపల్లి ఆంజనేయులు, పసుపులేటి నాగ ధనలక్ష్మి, నీటి సంఘ అధ్యక్షులు గుడాల వెంకటేశ్వర రావు, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సయ్యద్ అలీ జిన్నా,సోసైటీ కార్యదర్శి ప్రహరాజు రామ చంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహంకు తణుకు రెడ్ క్రాస్ సొసైటీ వారిచే దుప్పట్లు బహుకరణ

**తహశీల్దార్ వై.రవికుమార్ చొరవ**



**పెనుమంట్ర, మేజర్న్యూస్** :పోలమూరు సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం లోని విద్యార్థులకు పెనుమంట్ర మండలం తహశీల్దార్ వై. రవికుమార్ ప్రోత్సాహంతో తణుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారిచే బ్లాంకెట్స్, అరుణ్ కుమార్ వుడయార్ (శిల్పి )నత్తా రామేశ్వరం వారిచే ఆరు (6) సీలింగ్ ఫ్యాన్స్ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తణుకు రెడ్క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ పెండ్యాల సూర్యచంద్రరావు, వసతిగృహ సంక్షేమాధికారి ఎం. వి. సూర్యనారాయణ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## అపరిశుభ్రతతో వ్యాధుల వ్యాప్తి

**టిడిపి సీనియర్ నేత గంగిరెడ్ల మేఘాలదేవి**



**కొయ్యలగూడెం,రూరల్ మేజర్ న్యూస్** : పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి తద్వారా వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని టిడిపి రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘాల దేవి అన్నారు. ఈ సందర్భంగా పరింపూడి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛత ఆంధ్ర లో భాగంగా మహిళలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ, కచ్చా డ్రైనేజీ లలో పూడికతీతను తీయించి బ్లీచింగ్ జల్లించడం చేశారు . పంచాయతీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ గ్రామాలలో ఇంటింటికి తిరిగే చెత్త సేకరణకు వచ్చే వాహనాల్లో తడి చెత్త పొడి చెత్త విరివిరిగా వేయాలని మహిళలకు తెలిపారు.ప్రతి ఒక్కరు పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని మహిళలతో అన్నారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ కుమారి , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువులో మునిగి ఒక వ్యక్తి మృతి



పెదవేగి,మేజర్న్యూస్ : పెదవేగి మండలం కొప్పాక గ్రామంలో శనివారం ఉదయం ఒక విషాద ఘటన చోటుచేసుకుంది.దీనికి సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం సాయిబాబా అనే వ్యక్తి చెరువులో గేదెలను కడిగేందుకు దిగి నీట మునిగి మృతి చెందాడు. ఈ ఘటన పెదవేగి మండలం కొప్పాకలో శనివారం చోటుచేసుకుంది. మృతుడు సాయిబాబా (52) కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం గేదలు మేపేందుకు వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాలేదు. శనివారం కొప్పాక చెరువులో మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి శవపంచనామా నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గ్రూప్స్‌కి వెళ్లడం లక్ష్యం అంటున్న డీఎస్సీ విజేత వెలగల రమ్యశ్రీ



**పెనుమంట్ర, మేజర్ న్యూస్** :ఈరోజు రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన డి.ఎస్.సి.లో మూడు విభాగాల్లో మండలం లోని మార్టేరు గ్రామానికి చెందిన గృహిణి వెలగల రమ్యశ్రీ ర్యాంక్‌లు సాధించి, తన ప్రతిభ ను చాటుకుంది.

ఈమెకు స్కూల్ అసిస్టెంట్ కేటగిరిలో స్టేట్ 8వ ర్యాంక్,(జిల్లాలో 2 వ ర్యాంక్), పి.జి.టి. కేటగిరి లో 87.43 శాతం మార్కులుతో 13వ ర్యాంక్, టి.జి.టి.లో జోన్‌లో 4వ ర్యాంక్ లభించింది.గత సంవత్సరం ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్స్ (ఇ.ఎం.ఆర్.ఎస్.)పరిక్షలో ర్యాంక్ వచ్చినాఆ పోస్టులు సెంట్రల్ గవర్నమెంట్ పరిధిలో ఉన్నందునజాయిన్ కాలేదని ఆమె అన్నారు.

ఈ విజయం స్ఫూర్తితో గ్రూప్స్ ఎగ్జామ్స్ వ్రాసి, మంచిప్రభుత్వ కొలువు సాధించడం లక్ష్యం అన్నారు.గృహిణిగా, ఇద్దరు పిల్లలున్న తల్లిగా ఉంటూ, కఠోరశ్రమతో డి.ఎస్.సి లో మూడు ర్యాంక్స్ తెచ్చుకున్న రమ్యశ్రీని ఈసందర్బంగా పలువురు రాజకీయ, విద్యా, ఉపాధ్యాయ ప్రముఖులు అభినందించారు.

## ఒంగోలు సిపిఐ మహాసభలో ఏలూరు నుండి పాల్గొన్న కళాకారులు, జన సేవాదళ్ సభ్యులు




ఒంగోలు/ఏలూరు,మేజర్న్యూస్:భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర మహాసభల సందర్భంగా ఒంగోలు నగరంలో శనివారం జరిగిన భారీ ప్రదర్శన బహిరంగ సభలలో ఏలూరు జిల్లా నుండి కళాకారులు, యువ కమ్యూనిస్టు జన సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 28వ రాష్ట్ర మహాసభలు ఒంగోలు నగరంలో 23వ తేదీ నుండి 25 వరకు జరుగుతున్న విషయం తెలిసిందే. రాష్ట్ర మహాసభలు సందర్భంగా ఒంగోలు పట్టణమంతా ఎర్రజెండాలతో రెపరెపలాడుతుంది. అత్యంత ఉత్సాహభరితంగా ఒంగోలు నగరంలో సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ప్రారంభమయ్యాయి మహాసభల ప్రారంభం సందర్భంగా జరిగిన భారీ ప్రదర్శన బహిరంగ సభ లో ఏలూరు జిల్లా నుండి కొమ్ము డాన్స్, రేలారే నృత్యం, డప్పు కళాకారులు లతోపాటు 500 మంది యువ కమ్యూనిస్టు జన సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## టంగుటూరికి ఘన నివాళులు



**ఏలూరు,మేజర్న్యూస్** : ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా జిల్లా డి.ఆర్. డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్. విజయరాజు నివాళులర్పించారు. డి.ఆర్.డి.ఎ కార్యాలయం నందు ఆంధ్రకేసరిటంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## విద్యార్థుల ప్రవర్తన, మొబైల్ వినియోగంపై అవగాహన




**ఏలూరు, మేజర్న్యూస్** : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలూరు నందు ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో పోష్ యాక్ట్ – 2013 పై అవగాహన కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.గిరిబాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా అమరశ్రీనివాస్,స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్,ఫోక్సోకోర్టు, నాగమణి,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జి.గిరిబాబు మాట్లాడుతూ బాలికలు, స్త్రీలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధము, పరిహార చర్యల ప్రాముఖ్యతను తెలియజేశారు. కోఆర్డినేటర్ టీవీఎస్ పద్మావతి ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ విధులను గూర్చి వివరించారు.ముఖ్య అతిథి వి.అమర శ్రీనివాస్ ఫోక్సో యాక్ట్ ముఖ్య అంశాలను గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు.విశిష్ట అతిధి నాగమణి విద్యార్థుల ప్రవర్తన తీరు వారి సమాజంలో ఎలా ప్రవర్తించాలి,మొబైల్ అతిగా వాడటం వల్ల కలుగు నష్టాలు గురించి వివరించడం జరిగింది.శక్తి యాప్ గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమపై విద్యార్థినీ విద్యార్థులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ అజయ్ కుమార్, అధ్యాపకులు సుస్యలత,సుజాత, దుర్గాప్రసాద్,విజయకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేముల దీవిలో సూపర్ సిక్స్ విజయోత్సవ సభ





నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :మండలంలోని వేములదీవి వెస్ట్‌లో స్త్రీ శక్తి పథకం మహిళా సాధికారత, సూపర్ సిక్స్ పథకాల విజయోత్సవ సభను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ మహిళల సామర్థ్యాన్ని పెంపొందించడానికి రూపొందించిన “స్త్రీ శక్తి” పథకం గురించి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రత్యేకంగా వివరించారు. రైతులకు అందిస్తున్న “అన్నదాత సుభిక్షభవ” పథకం ద్వారా వారికి ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా ఉందని తెలిపారు. అలాగే ఆరోగ్య రంగంలో ప్రజల సంక్షేమ దృష్ట్యా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రతి కుటుంబానికి పంపిణీ చేయనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆకన చంద్ర శేఖర్, కొల్లు పెద్దిరాజు,మైల వసంతరావు, వాతాడి ఉమా, బందెల రవీంద్ర,వాతాడి కనకరాజు, నిప్పులేటి తారక రామారావు,దేసినీడి గంగాధర్, అడ్డాల శ్రీనివాస్ రావు, అందే నారాయణ, పోలిసెట్టి శ్రీనివాస్, పోలిసెట్టి నలిని, అంబటి అరుణ నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ అగ్రనేత మాజీ ఎంపి సురవరం మృతికి సంతాపం



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) మాజీ పార్లమెంట్ సభ్యులు, సిపిఐ జాతీయ సమితి మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి చెందటం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్య వర్గ సభ్యులు మండల నాగేశ్వరావు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి 1942 మార్చి 25న జన్మించారని అన్నారు. 83 సంవత్సరాల వయసులో శుక్రవారం రాత్రి అనారోగ్యంతో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు. యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు 2జి కుంభకోణాన్ని బయట పెట్టడంలో సుధాకర్ రెడ్డి ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. 1970 ప్రారంభం నుండి కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి సభ్యులుగా, కార్యవర్గ సభ్యుడిగా, కార్యదర్శి వర్గ సభ్యుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శి గా పనిచేశారని గుర్తు చేశారు. సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మూడు పర్యాయాలు ఆయన పని చేశారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా రెండు పర్యాయాలు పనిచేశారని అన్నారు. కమ్యూనిస్టు రాజకీయాల్లో మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక సదస్సులు, సమావేశాల్లో పాల్గొన్నారని కొనియాడారు. ప్రజా ఉద్యమాలు నిర్మించడంలో అనేకసార్లు జైలు జీవితం గడిపారని గుర్తు చేశారు. రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యుడుగా, పార్లమెంటు స్టాండింగ్ కమిటీల్లో పని చేశారని గుర్తు చేశారు. సుధాకర్ రెడ్డి మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఆయన మృతికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తాడేపల్లిగూడెం పట్టణ కమిటీ సంతాపాన్ని తెలిపారు.

## డీలర్లు కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు

### - డివిజనల్ అధికారి ఎం.వి.రమణ



**కొయ్యలగూడెం రూరల్ మేజర్‌న్యూస్ :** ఎరువుల దుకాణం దారులు కృత్రిమ యూరియా డి ఏ పి వంటి వాటి కొరతను సృష్టించిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డివిజనల్ అధికారి ఎం.వి .రమణ అన్నారు .ఈసందర్భంగా కొయ్యలగూడెం మండలం నందు ఉన్నటువంటి ఎరువుల షాపులను డివిజనల్ అధికారి శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు ఆమె మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు ,పురుగుమందులు కొనుగోలు చేసే రైతులకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. ఎరువులు ఎమ్మార్పీ కంటే అధిక ధరలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కోట రామచంద్రపురం వ్యవసాయ సంచాలకులు పి బుజ్జి బాబు మాట్లాడుతూ డీలర్ల వద్ద ఉన్న లైసెన్సు దస్త్రాలను పరిశీలించారు. రైతులు రసాయన ఎరువులు వాడకుండా నానో యూరియా నానో డిఏపి లను పంటలకు వాడటం అలవాటు చేసుకోవాలని తద్వారా ఖర్చులు తగ్గి ఆదాయం వస్తుందని అన్నారు.డీలర్లు బ్లాక్ బోర్డ్ ధరల పట్టిక పై ఎప్పటికప్పుడు వివరాలు పొందుపరచాలని చెప్పారు. కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు, వ్యవసాయ అధికారి కె.వి.ఎన్. పోసరావు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి.. న్యాయవాదులు



**మొగల్తూరు, మేజర్‌న్యూస్ :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన జాతీయ పథకాల పై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో నరసాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ శనివారం మొగల్తూరు మండలం ముత్యాల పల్లి గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామరాజు అధ్యక్షతన నిర్వహించిన చట్టాలపై కార్యక్రమానికి బార్ అసోసియేషన్ జనరల్ కార్యదర్శి వి. సూర్య ప్రకాశరావు, లీగల్ సర్వీసెస్ సభ్యులు సి. హెచ్.దానయ్య నాయుడు ముఖ్య అధితులుగా పాల్గొన్నారు.ఈసందర్భంగా వారుమాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించే ఉచిత న్యాయ సేవలు, పథకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇప్పటికీ మారు మూల గ్రామాల్లో జరుగున్న బాల్య వివాహాలు, పసిపిల్లలపై జరుగుతున్న అకృత్యాలు జరగకుండా గ్రామ పెద్దలు పరిశీలిస్తూ ఉండాలని, ఎస్. సి, ఎస్.టి అట్రాసిటీ చట్టం దుర్వినియోగం కాకుండా, దానిపై పూర్తి అవగాహన కలిగియుండాలని, మొబైల్ లో ఆన్లైన్ గేమ్స్ ఆడడం వల్ల మానసిక రుగ్మతలకు గురవుతారని విద్యార్థులు విద్య పై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోగించాలన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు ప్రత్యేక తరగతులను మహిళా ఉపాధ్యాయులు నిర్వహించాలన్నారు. కన్స్యూమర్ చట్టం, గృహ హింస చట్టం, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ 1930 మొదలగు వాటిపై అవగాహన కలిగి ఉండాలని పాల్గొన్న న్యాయవాదులు వివరించారు. ఈ కార్యక్రమంలో వై.డి ఫణికర్, కె. చిట్టి పద్మజ, కె.కరుణ్ కుమార్, ఆనంద్ బాబు, మొగల్తూరు మహిళా ఎస్. నాగలక్ష్మి పంచాయతీ ప్రెసిడెంట్ ఎ.సూరిబాబు, కార్యదర్శి, ఐ.సి.డి. ఎస్ సూపర్వైజర్, పారా లీగల్ వాలంటీర్‌లు ఎన్ .రాంబాబు, డి.వరలక్ష్మి విద్యార్థులు, అంగన్వాడి సిబ్బంది, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం, ఉండి నియోజకవర్గాలకు బీజేపీ ఇంచార్జీగా కలిదిండి వినోద్ వర్మ



భీమవరం,మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కలిదిండి వినోద్ వర్మ భీమవరం, ఉండి నియోజకవర్గాల బీజేపీ ఇంచార్జీగా నియమితులయ్యారు. పార్టీ పటిష్టతకు ఆయన చేస్తున్న కృషి, అంకితభావాన్ని పార్టీ అధిష్టానం గుర్తించింది. జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అయినపూడి శ్రీదేవి భీమవరం, ఉండి నియోజకవర్గాలకు బీజేపీ ఇన్చార్జిగా కీలక బాధ్యత వినోద్ వర్మ కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.పార్టీని బూత్ స్థాయి నుంచి పటిష్టం చేసే విధంగా కృషి చేస్తానని, సెప్టెంబర్ మూడో తేదీన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ భీమవరం పర్యటనను ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త విజయవంతం చేయాలి అని వినోద్ వర్మ కోరారు. కొత్త బాధ్యతతో వినోద్ వర్మ పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్తారని బీజేపీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## ఆంధ్ర కేసరి టంగుటూరికి మంత్రి డాక్టర్ ‘నిమ్మల’ నివాళులు



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ నందు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు, జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించినఅర్పించారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ పాలకులను ఎదిరించిన ధైర్యశాలి ప్రకాశం పంతులు అని, అలాగేఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చారు,ప్రతి ఒక్కరూ ప్రకాశం పంతులను స్ఫూర్తిగా, ఆదర్శంగా తీసుకోవాలి మంత్రి అన్నారు.

## గంజాయితో జీవితాలు నాశనం

### తాడేపల్లిగూడెం పట్టణ సీఐ ఆది ప్రసాద్



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** గంజాయి వద్దు జీవితమే ముద్దు అని తాడేపల్లిగూడెం టౌన్ సీఐ బి.ఆదిప్రసాద్ అన్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, డీఎస్పీ విశ్వనాథ్ ఆదేశాల మేరకు గంజాయి వినియోగ నియంత్రణపై శుక్రవారం రాత్రి తాడేపల్లిగూడెం పట్టణం యాగర్లపల్లి ప్రాంతంలో యువకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఆదిప్రసాద్ మాట్లాడుతూ గంజాయి, మద్యం, గుట్కా వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల జీవితాలు నాశనమవుతాయన్నారు. విద్యార్థి దశలోనే జల్సాల కోసం నిషేధిత మత్తు పదార్థాలు తీసుకోవడంతో పాటు చెడు అలవాట్ల బారిన పడుతున్నారన్నారు. ఈజీగా వచ్చే సొమ్ములు కోసం తాపత్రయ పడి దొంగతనాలు, సైబర్ క్రైమ్‌లకు పాల్పడుతున్నారన్నారు. ఇటీవల కాలంలో ఇటువంటి కేసుల్లో యువకులు అరెస్టయిన సంఘటనలు ఉన్నాయన్నారు. క్షణిక సుఖానికి పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. విద్యార్థి దశలోనే తమ జీవిత లక్ష్యాలను ఎంచుకుని అటుగా పయనించాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై బాదం శ్రీనివాస్, ట్రయినీ ఎస్సై వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.